అసలు తనీ ఊరు ఎందుకు వచ్చినట్లు? ఈ ఊళ్లో తన కేంపనుంది? పనిమాలి ఇక్కడికొచ్చి ికి బలపం కట్టుకుని పిచ్చి పిచ్చిగా ఊరంతా తగుదునమ్మా అని చుట్టబెట్టాడు. చివరికేమయింది? ఆ మీసాల పోలీసు దృష్టిలో పడ్డాడు. 'నాకేం తెలీదు మొర్రో, నన్ను వదిలెయ్యి' అంటూ కాళ్ళా పట్టుకు వేలాడినా, కనికరించలేదు. చుట్టూ ఉన్న జనం కూడా తనని ఒక గొప్ప దోషిలాగా చూశారు. ఘానికి కీడు చేసే తక్షణ శత్రువు లాగా భావించేరు. క్షమించరాని నేరస్థుడిగా నిర్ణయించారు. తన లి నేరస్థుణ్ని వెంటనే బొక్కలోకి తోసి శిక్షించకపోతే, శాంతి భద్రలతకి తీవ్రమయిన అఘాతం ుతుందని తీర్మానించారు. ఫలితంగా తనిక్కడి కొచ్చి పడ్డాడు. తిండీ తిప్పలూ లేవు. తన గోడు షి చుకునే నాథుడూ లేడు. గుడ్డిలో మెల్ల తనని తీసుకొచ్చిన పోలీసు తనని నేరుగా కొట్లో నె య్యలేదు. స్టేషన్లోకి తీసుకొచ్చి వసారా, ముందు గది దాటాక ఈ గదిలోకి నడిపించుకొచ్చి పొడవాటి ఽ కూచోమని శాసించాడు. దేబిరిస్తున్నట్టుగా చివరి ప్రయత్నంగా తను మళ్ళీ ఏదో అనబోతే ని దులపరించినట్టు అదిలించాడు. తన మొర వినేకర్మ అతనికేం పట్టనట్టుగా ప్రవర్తించేడు.

ఏం చెయ్యాలో తోచక ఆ బల్ల మీద చతికిలబడ్డాడు సుందరం. అలా తీసుకొచ్చిన తనని ఎప్పుడు లేస్తారో, అసలు వదలరో, జైల్లో పడేస్తారో లేదా ఏ నేరమో మోపి కోర్టుకి కట్టేస్తారో కూడా అర్థం డంలేదు సుందరానికి.

సుందరానికి ఏడుపొస్తోంది. అవును - తనని ఏ కారణమూ లేకుండానే ఆ బుర్రమీసాల పోలీసు ుచ్చి ఇక్కడ పడేశాడు. కేవలం - కేవలం అనుమానం మీదే తనని లాక్కొచ్చాడు.

ఈ దేశంలో పోలీసులు తమకి విస్తృతమయిన అధికారాలు సంక్రమింపజేసుకున్నారు.

ఒక వ్యక్తిని ఏ అభియోగమూ లేకుండానే తెచ్చి జైల్లో పడెయ్యవచ్చు. నెలల తరబడి వేధించవచ్చు. ానుషంగా బాధించవచ్చు. అసభ్య పదజాలంతో అవమానించవచ్చు.

ఆలోచిస్తున్న కొద్దీ సుందరానికి మెదడు వేడెక్కిపోతోంది.

అసలు తనకీ ఊరు రావాలనే ఆలోచన కలగకపోతే, ఇప్పుడీ అనర్థం జరిగేది కాదు. తనకీ అవస్థ డి ఉండేదీ కాదు. సుందరం ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో అలా అనుకున్నాడే తప్ప - అతనీ ఊరు ండా ఎలా ఉండగలడు? ఈ ఊరి మీద అతని కున్న మమకారం రాకుండా ఊరుకోనిస్తుందా-

నిజానికి ఇంటి దగ్గర బయలుదేరే ముందు సుందరానికీ ఊరు రావాలన్న ఆలోచనే లేదు. కంపెనీ ద ప్రయాణమై వచ్చేడు - ఇక్కడికి ముప్పై కిలోమీటర్ల దూరంలో ఉన్న పట్నానికి. తీరా తన పని చేసుకుని ఇంటికి వెళ్ళిపోదామనుకుటూండగా, యథాలాపంగా ఈ గ్రామం పేరు తన చెవిని ది. తనీ గ్రామానికి మరీ చేరువలోకి వచ్చాడని తెలుసుకుని అతని మనసు ఆనందంతో ెపోంంది.

ఇది తను పుట్టిన ఊరు. తనకు జన్మనిచ్చిన స్థలం. బాల్యంలో కొద్దికాలం ఇక్కడ గడిచిందంతే. ్రాత ఈ ఊరి ముఖమే చూడలేదు. ఈ గ్రామం పేరు విని అనిర్వచనీయమయిన ఆనందానుభూతికి య్యా డు. ఎక్కడో కోస్తా జిల్లాలో ఆ చివరడుంటున్న తనకి మళ్లీ ఇంత దూరం వచ్చే అవకాశం తుందన్న ఆశ లేదు. ఖర్చులు కంపెనీ భరిస్తోంది కనుక గానీ తనంత తానుగా డబ్బు ఖర్చు చేసి కాలంలో మళ్ళీ ఈ ప్రాంతాలకి వచ్చే అవకాశం శూన్యం.

